# జాతీయాదాయం, రాష్ట్ర ఆదాయం - వివిధ రంగాల వాటా

1. జాతీయాదాయాన్ని లెక్కించడంలో సమస్యలు?

జ:

- కొన్ని వస్తుసేవలు ద్రవ్య రూపంలో లెక్కించలేం
- చిన్న తరహా సంస్థలు అకౌంట్లను సరిగా నిర్వహించకపోవడం
- ఉత్పత్తికి సహాయ పడిన ప్రజల త్యాగాలు, కష్టాలు, ప్రయత్నాలు లెక్కించడం వీలు కాదు.
- ధరల్లో మార్పులు రావడం
- భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృత్తుల్లో ప్రత్యేకీకరణ లేకపోవడం
- ఉత్పత్తి ఐన వాటిలో కొంత మొత్తం స్వయం వినియోగం చేయడం

2. జాతీయాదాయ అంచనాల వల్ల ప్రయోజ నాలు?

జ:

- ఉత్పత్తి కారకాలకు చెల్లించే వాటాలు తెలుస్తాయి
- తలసరి ఆదాయాన్ని పొందొచ్చు.
- ఆదాయ అసమానతలు తెలుసుకోవచ్చు
- ప్రాంతీయ అసమానతలు తెలుసుకోవచ్చు
- దేశంలో ఆర్థిక ప్రణాళికల తయారీ, అమలుకు ఉపయోగపడుతుంది
- వెనకబడిన/ తక్కువ అభివృద్ధి చెందిన దేశాల సమస్యలు తెలుసుకోవచ్చు.

3. తలసరి ఆదాయం అంటే?

జ:తలసరి ఆదాయం = జాతీయాదాయం/ దేశ జనాభా

4. తలసరి ఆదాయ లెక్కల ద్వారా ప్రయోజనాలు?

జ:
- ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలుసుకోవచ్చు
- దేశాలను తక్కువ, మధ్య, అధిక ఆదాయ వర్గ దేశాలుగా వర్గీకరణ.

5. ప్రపంచంలో అధిక తలసరి ఆదాయం ఉన్న దేశం? జ: స్విట్జర్లాండ్

6. భారత దేశంలో అధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం? జ: గోవా

7. ఆంధ్రప్రదేశ్‌లో అధిక తలసరి ఆదాయం ఉన్న జిల్లా?

జ: హైదరాబాద్ (₹ 64,620)

8. రాష్ట్రంలో తక్కువ తలసరి ఆదాయం ఉన్న జిల్లా? జ: శ్రీకాకుళం

9. దేశంలో తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం? **జ: బీహార్**

10. 2009-10లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదా యం (2004-05 స్థిర ధరల్లో)?

**జ: ₹ 36,345**

11. 2010-11లో రాష్ట్ర తలసరి ఆదాయం (2004-05 స్థిర ధరల్లో)? **జ: ₹39,240**

12. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 2009-10 నుంచి 2010-11కు ఎంత పెరుగుదల రేటు సాధించింది?

**జ: 7.97%**

13. 2004-05 సిర్ధధరల్లో జీఎస్‌డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ / రాష్ట్ర స్థూల ఉత్పత్తి) 2009-10 నాటికి ఎంత నమోదైంది? **జ: ₹ 3,40,712 కోట్లు**

14. 2010-11లో జీఎస్‌డీపీ ఎంత నమోదైంది? **జ: ₹ 3,71,007 కోట్లు**

15. జీఎస్‌డీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) వృద్ధిరేటు? **జ: 8.89%**

16. ప్రాథమిక రంగం వృద్ధి రేటు?

**జ: 8.39%**

17. ద్వితీయ రంగం వృద్ధి రేటు?

**జ: 7.79%**

18. తృతీయ రంగం వృద్ధి రేటు?

**జ: 9.61%**

19. ఆంధ్రప్రదేశ్‌లో ఏ రంగంలో వృద్ధి రేటు ఎక్కువ?

**జ: తృతీయ/ సేవా రంగం**

20. 2010-11 సంవత్సరానికి స్థూల దేశీయ పొదుపు (జీడీఎస్ - గ్రాస్ డొమెస్టిక్ సేవింగ్స్)? **జ: 33.7%**

21. 2010-11 సంవత్సరానికి స్థూల దేశీయ పెట్టుబడి (జీడీఐ - గ్రాస్ డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్) ఎంత? **జ: 36.5%**

22. స్థూల దేశీయ పొదుపు కంటే, స్థూల దేశీయ పెట్టుబడి (జీడీఐ)?

**జ: ఎక్కువగా ఉంది.**

23. స్థూల జిల్లా ఉత్పత్తి (జీడీడీపీ - గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) అంటే?

**జ: జిల్లా భౌగోళిక సరిహద్దు లోపల ఉత్పత్తి ఐన మొత్తం వస్తు సేవల మార్కెట్ విలువను జీడీడీపీ అంటారు.**

24. రాష్ట్రంలో జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) అధికంగా ఉన్న జిల్లా ఏది?(2004-05 స్థిర ధరల్లో 2009-10 నాటికి)

**జ: హైదరాబాద్ (₹ 31,670 కోట్లు)**

25. 2004–05 స్థిర ధరల్లో 2009–10 సంవత్సరానికి జీడీడీపీ తక్కువగా ఉన్న జిల్లా ఏది?

జ: **శ్రీకాకుళం (₹ 6,819 కోట్లు)**

26. 2004–05 స్థిర ధరల్లో 2009–10 సంవత్సరానికి రాష్ట్ర జీఎస్‌డీపీ?

జ: **₹ 3,40,712 కోట్లు**

27. ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్‌డీపీ?

జ: **₹ 4,75,267 కోట్లు**

28. ప్రస్తుత ధరల వద్ద 2009–10 సంవత్సరానికి రాష్ట్రంలో అత్యధిక జీడీడీపీ ఉన్న జిల్లా ఏది?

జ: **హైదరాబాద్ (₹ 42,006 కోట్లు)**

29. ప్రస్తుత ధరల వద్ద 2009–10 సంవత్సరానికి రాష్ట్రంలో అత్యల్ప జీడీడీపీ ఉన్న జిల్లా?

జ: **విజయనగరం (₹ 9,924 కోట్లు)**

30. రాష్ట్ర తలసరి ఆదాయం = ?

జ: **రాష్ట్ర ఆదాయం / రాష్ట్రంలోని జనాభా**

31. రాష్ట్ర తలసరి ఆదాయం వల్ల ప్రయోజనం?

జ: **రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలుసుకోవచ్చు.**

32. రాష్ట్ర ఆదాయం అంటే?

జ: **జీఎస్‌డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్/**
**రాష్ట్ర స్థూల ఉత్పత్తి)**

33. ఆంధ్రప్రదేశ్‌లో స్థూల మూలధన సంచయనం (జీఎఫ్‌సీఎఫ్ – గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్)నకు ప్రభుత్వ, ప్రైవే ట్ రంగాల వాటాలు ఎంత?

జ: **ప్రభుత్వ రంగం వాటా – 30.05%**
**ప్రైవేట్ రంగం వాటా – 69.95%**

34. దేశంలో స్థూల మూలధన సంచయనం (జీఎఫ్‌సీఎఫ్)నకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల వాటాలు ఎంత?

జ: **ప్రభుత్వ రంగం వాటా – 26.05%**
**ప్రైవేట్ రంగం వాటా – 73.95%**

35. ఆంధ్రప్రదేశ్‌లో జీఎఫ్‌సీఎఫ్‌ను కొలిచేం దుకు ఏ విధానాన్ని అనుసరిస్తున్నారు?

జ: **వ్యయ విధానం**

36. భారతదేశ జీడీపీ వృద్ధి రేటు ఎంత?

జ: **8.6%**

37. భారతదేశంలో ప్రాథమిక రంగం వృద్ధిరేటు ఎంత? **జ: 5.4%**

38. భారతదేశంలో ద్వితీయ రంగం వృద్ధిరేటు? **జ: 8.1%**

SAKSHI

39. భారతదేశంలో తృతీయ రంగం వృద్ధిరేటు? **జ: 9.61%**

40. 2010-11 సంవత్సరానికి భారతదేశ జీడీపీలో ప్రాథమిక రంగం వాటా?

**జ: 18.5%**

41. 2010-11 సంవత్సరానికి భారతదేశ జీడీపీకి ద్వితీయ రంగం వాటా?**జ:18.2%**

42. 2010-11 సంవత్సరానికి భారతదేశ జీడీ పీకి తృతీయ రంగం వాటా? **జ: 63.13%**

43. దేశ జీడీపీకి ఆదాయం సమకూర్చుతున్న రంగాల వరుసక్రమం?

**జ: 1. తృతీయ రంగం/సేవా రంగం**

**2. ప్రాథమిక రంగం**

**3. ద్వితీయ రంగం**

44. 2010-11 సంవత్సరానికి దేశంలో ఉద్యోగ కల్పనలో రంగాల వరుసక్రమం?

**జ: 1. ప్రాథమిక రంగం – 56.7%**

**2. ద్వితీయ రంగం – 17.5%**

**3. తృతీయ రంగం – 25.8%**

45. భారతదేశంలో అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం?

**జ: వ్యవసాయ రంగం (అందుకే భారతదేశాన్ని వ్యవసాయక దేశం అంటారు)**

46. భారతదేశంలో అతి తక్కువ ఉపాధి కల్పిస్తున్న రంగం

**జ: ద్వితీయ రంగం/పారిశ్రామిక రంగం**

47. 2010-11 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ వివిధ రంగాల వాటా ఎలా ఉంది?

**జ: 1. ప్రాథమిక రంగం – 25.10%**

**2. ద్వితీయ రంగం – 24.30%**

**3. తృతీయ రంగం – 50.60%**

48. ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీకి అత్యధిక వాటా కల్పిస్తున్న రంగం ఏది?

**జ: తృతీయ/సేవారంగం**

**వరుస క్రమం:**

**1. తృతీయ రంగం – 50.60%**

**2. ప్రాథమిక రంగం – 25.10%**

**3. ద్వితీయ రంం – 24.30%**

49. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల కల్పనలో వివిధ రంగాల వరుస క్రమం ఎలా ఉంది?

**జ: ప్రాథమిక రంగం – 61 %**

**తృతీయ రంగం – 22 %**

**ద్వితీయ రంగం – 17%**

50. సంపద ఒక?

జ: **స్థిరచలాంకం**

51. ఆదాయం ఒక? జ: **ప్రవాహ చలాంకం**

52. ఒక దేశంలో గృహ రంగం, వ్యాపార రంగం ఉంటే దాన్ని ఏమంటారు?

జ: **రెండు రంగాల నమూనా**

53. ఉత్పత్తి కారకాలు ఏ రంగంలో ఉంటాయి?

జ: **గృహ/కుటుంబ రంగంలో**

54. ఉత్పత్తి కారకాలు ఏవి?

జ: **భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపన**

55. ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలాలు చెల్లించే రంగం ఏది?

జ: **వ్యాపార/ సంస్థల రంగం**

56. ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలాలు లేదా ధరలు ఏమిటి?

జ: **1. భూమికి – బాటకం**

**2. శ్రమకు – వేతనం**

**3. మూలధనం – వడ్డీ**

**4. వ్యవస్థాపన – లాభాలు**

57. అత్యధిక పొదుపు చేసే రంగం ఏది?

జ: **గృహ రంగం**

58. రెండు రంగాల నమూనాలో ప్రోత్సా హకంగా (Injection) గా పని చేసేది?

జ: **పెట్టుబడులు**

59. మూడు రంగాల నమూనా అంటే?

జ: **రెండు రంగాల నమూనాకు ప్రభుత్వ రంగం కలిపి చెప్పేది**

**1. గృహరంగం 2. వ్యాపార రంగం**

**3. ప్రభుత్వ రంగం**

60. మూడు రంగాల నమూనాను ఏమని పిలుస్తారు?

జ: **పరిపాలనా ఆర్థిక వ్యవస్థ**

61. మూడు రంగాల నమూనాలో ఛిద్రం (Leakage) అని దేనిని అంటారు?

జ: **ప్రభుత్వం విధించే పన్నులు** (Taxes)

62. పన్నుల విధింపు వల్ల ఏం జరుగుతుంది?

జ: **ఆదాయ ప్రవాహం క్షీణిస్తుంది**

63. మూడు రంగాల నమూనాలో ప్రోత్సా హకం (Injection) అని దేనిని అంటారు?

**జ: ప్రభుత్వ పెట్టుబడి** (Govt. Investment)

64. ప్రభుత్వ పెట్టుబడి వల్ల?

**జ: ఆదాయ ప్రవాహం పెరుగుతుంది**

65. మూడు రంగాల నమూనాకు విదేశీ రంగం కలుపగా వచ్చేది?

**జ: 4 రంగాల నమూనా. దీనిని 'ఓపెన్ ఎకానమీ' అంటారు.**

66. నాలుగు రంగాల నమూనాలో ఛిద్రం ఏమిటి?

**జ: దిగుమతులు** (Imports)

67. దిగుమతుల వల్ల?

**జ: ఆదాయ ప్రవాహం క్షీణిస్తుంది**

68. నాలుగు రంగాల నమూనాలో ప్రోత్సాహకం (Injection) ఏమిటి?

**జ: ఎగుమతులు** (Imports)

69. ఎగుమతుల వల్ల?

**జ: ఆదాయ ప్రవాహం పెరుగుతుంది**

70. రెండు రంగాల నమూనా సమతౌల్యానికి నిబంధన ఏమిటి?

**జ: పొదుపు = పెట్టుబడి**, S = I

71. మూడు రంగాల నమూనా సమతౌల్యానికి నిబంధన ఏమిటి?

**జ:పొదుపు + పన్నులు = పెట్టుబడి + ప్రభుత్వ వ్యయం**

S + T = I + G
T=taxes
G=Govt. expenditure

72. నాలుగు రంగాల నమూనా సమతౌల్యానికి నిబంధన ఏమిటి?

**జ:పొదుపు+పెట్టుబడి+దిగుమతులు= పెట్టుబడి+ప్రభుత్వ వ్యయం+ ఎగుమతులు**

S + I + M = I + G + x
M = Imports; X = Exports.